## అడల్ట్స్ ఓన్లీ కథ

# తీపు నవ్వులు కలసిన శుభవేళ

**పి. సుభాషిణి**

అమెరికా నుండి హైదరాబాద్‌కి విమాన ప్రయాణం హైదరాబాద్ నుండి గుంటూరు జిల్లాలోని ఆ మూరుమూల గ్రామం వరకూ ఏ.సి. కారులో ప్రయాణం.

పల్లెకు చేరేవరకూ సమన్విత్‌కి పెద్దగా ఇబ్బందిగా అనిపించలేదు. కారు దిగి పాతకాలం నాటి ఇంటిని పరిశీలించి చూడగానే 'ఇండియాలో ఇళ్ళు ఇలా వుంటాయా?' అనిపించింది. ఉక్కపోత వాతావరణం అనీజీనెస్‌ని కలిగించింది.

నిలువెత్తు విగ్రహం వరండాలో నుండి నెమ్మదిగా నడుచుకుంటూ వచ్చి తన ముందు ఆగి ''ప్రయాణం బాగా సాగిందా మనవడా!'' అడిగాడాయన.

సమన్విత్ ఆయనకేసి చిరునవ్వుతో చూసాడు. పరస్పర కలయిక మొదటి సారే కావచ్చు. కానీ తామిద్దరూ ఒకరికొకరు సుపరిచితులే! ఫోటోల్లో చూసుకోవడం, ఫోన్‌లో పలకరించుకోవడం, ఎప్పుడూ జరుగుతున్నదే!! 'అంతేకాదు తామిద్దరికీ వారధిగా వున్న డాడీ నుండి ఈ తాతగారి గురించి ఎన్ని కబుర్లు తను విన్నాడో!'

అతడు నిలువుగా తలాడించి ''బాగున్నారా తాతయ్యా?'' అడిగాడు. ఆయన నవ్వాడు.

కారు శబ్దం విని లోపల నుండి పరుగెత్తుకొచ్చారు పదిమంది. పెదనాన్న, పెద్దమ్మ, చిన్నాన్న, పిన్ని, పెద్దనాన్న కొడుకు, జగన్, అతడి భార్య రేణుక, వారి పాప జాహ్నవి, చిన్నాన్న కొడుకులు లేరు, ఈశ్వర్, కూతురు ప్రీతి.. రక్తసంబంధీకులందర్నీ ఒక్కసారిగా చూడడంతోనే అతడికి చాలా ఆనందం కలిగింది.

అందరూ అతడిని చుట్టుముట్టి ప్రశ్నలతో ఉక్కిరి బిక్కిరి చేసారు. అతడు అందర్నీ పేరుపేరునా పలకరించాడు.

ఆ ఇంటిలోని ప్రతి ఒక్కరూ తనపట్ల ప్రదర్శిస్తున్న ప్రేమాభిమానాలు, కొత్తగా, గమ్మత్తుగా అనిపించాయి సమన్విత్‌కి.


★ ★ ★

వేణుకి ఇరవై రెండేళ్ళ వయసుంటుంది. తన ఈడువాడే కావడం, తనలాగే కంప్యూటర్స్ చదువుతుండడంతో స్నేహం కుదిరింది.

''నీకూ- నాకూ రెండు నెలల వయసు తేడా వుంది. మరి నేను నిన్ను 'అన్నయ్యా' అని పిలవాలా! లేక 'వేణు' అనొచ్చా?'' అడిగాడు సమన్విత్.

అతడు పెద్దగా నవ్వి ''ఒరేయ్ వేణూ! అని పిలువ్.. సరేనా?'' అన్నాడు.

ప్రీతి కాఫీ కప్పుతో గదిలోకొచ్చింది. ''హాయ్ పెళ్ళికూతురా?'' చెల్లెల్ని పలకరించాడు సమన్విత్. ఆమె పెళ్ళి కోసమే అతడు అమెరికా నుండి



వచ్చింది.

కాఫీ కప్పు అందించాక ''ఏం మాట్లాడుకుంటున్నారన్నయ్యా?'' అడిగింది.

''పిలుపులు ఫిక్స్ చేసుకుంటున్నాం''

''అంటే?''

''అంటే వీడిని 'అన్నయ్య' అనాల్నా? లేక 'వేణు' అని పిలవాలా- అన్నది మాట్లాడుకుంటున్నాం'' చెప్పాక నవ్వాడు సమన్విత్.

ప్రీతి నవ్వి వెళ్ళిపోయింది.

''సరే! కాసేపు రెస్ట్ తీసుకో సాయంత్రం ఇద్దరం అలా పొలాలవైపు వెళ్దాం'' చెప్పాడు వేణు.

సమన్విత్ తలాడించాడు. 'తనింతవరకూ అమెరికాలోని స్పీడ్ కల్చర్‌లో బ్రతికాడు. ఈ దేశం వచ్చాక ఈ గాలిలోనే ఏదో తెలియని ప్రశాంతత వుండి తన మనసును తాకుతున్న ఫీలింగ్ కలుగుతోంది. కాని... కాని వాతావరణమే కాస్త ఇబ్బందికరంగా వుండి' మనసులోనే అనుకున్నాడు.

ఆ సాయంత్రం సమన్విత్ వేణుతో కలిసి పొలాల వైపు నడిచాడు. తను రోడ్డమ్మట నడుస్తుంటే, ఇళ్ళ ముందు కూర్చున్న కొందరు వ్యక్తులు తనకేసి అదోలా చూడటం, గుసగుసలాడుకోవడం గమనించాడు. ఒకరిద్దరు వేణును అడిగారు ''ఏరా వేణు! తను పాండురంగం కొడుకా?''

''అవును''

''అమెరికా నుండి ఎప్పుడొచ్చాడు?''

''ఈ ఉదయమే''

ఆ చూపులు, పలకరింపులు అతనికి నవ్వు తెప్పించాయి.

సమన్విత్ నవ్వు చూసి వేణు అడిగాడు. ''ఎందుకు నవ్వుతున్నావ్?''

''అమెరికా గుర్తుకొచ్చింది''

''ఎందుకు?''

''అక్కడ ఎవ్వరికీ ఇతరుల గురించి పట్టించుకునేంత ఓపిక, తీరిక వుండవు. ఇలా ఇతరులను పరిశీలనగా చూడడం, ఆరాలు తీయడం అసలుండదు''

వేణు మాట్లాడలేదు. నవ్వి ఊరుకున్నాడు. 'తన పల్లె జనం చూపించే అత్యుత్సాహం, తనను సిగ్గుపడేలా చేస్తుందేమో' అనిపించింది సమన్విత్‌కి.

ఊరు దాటి పొలం చేరుకున్నారిద్దరూ.

పచ్చటి పొలాలు స్వచ్ఛమైన చల్లని గాలి. పొలాల్లో అక్కడక్కడా కష్టపడుతూ కనిపించే జనం ఈ వాతావరణంలో ఆర్టిఫిషియాలిటీ లేదు. అంతా స్వచ్ఛతే. కాని.. కాని.. మనిషికి కావలసింది ఇలాంటి జీవితమా? అమెరికాలో పుట్టి పెరిగిన భావజాలం మనసుని తృప్తి పరచలేదు. అతడికి ఆ జనం మీద జాలి కలిగింది.

వేణు పొలమంతా పరికించి చూసాక, మోటార్ షెడ్‌వైపు అడుగులేస్తుంటే సమన్విత్ అడిగాడు ''అటెక్కడికి?''

''మన పాలేరు సంజీవి మోటార్‌షెడ్‌లో వున్నాడేమో చూసి వస్తాను. తనైతే తాటిచెట్టు ఎక్కి తాటి గెలలు కొడతాడు''

''సరే! నేనూ వస్తానుండు'' సమన్విత్ అతడి వెనకే నడవసాగాడు.

ఇద్దరూ మోటార్‌షెడ్‌కి పదడుగుల దూరం వరకూ వెళ్ళాక వేణు అడుగులు ముందుకు పడకుండా ఆగాయి. సమన్విత్ అతడి ముఖంలోకి చూసి 'ఆగావేం?' అన్నట్టుగా కళ్ళెగరేసాడు.

వేణు ఏదో చెప్పబోయాడు. సరిగ్గా అదే క్షణం సమన్విత్ చెవులను తాకాయి ఆ శబ్దాలు... స్త్రీ పురుష సంయోగం వేళ వారివురి నోట వెలువడే మైమరపు మూలుగులు...

సమన్విత్‌కి అర్థం కాలేదు. అందుకే వేణు అతడిని ఆపాలని ప్రయత్నించే లోపే, వడివడిగా అటు అడుగులు వేసాడు.

## సినిమాల్లో కంటిన్యూ అవుతా

**తన బాయ్‌ఫ్రెండ్-యోగా గురువు భరత్ ఠాకూర్‌ని పెళ్లి చేసుకుంటున్న భూమిక- పెళ్లి తరువాత సినిమాలకు గుడ్‌బై చెప్పవచ్చుననుకున్నారంతా. కానీ అందరి అంచనాలను తారుమారు చేస్తూ తాజాగా భూమిక ఓ మాట సెలవిచ్చింది. అదేంటంటే- పెళ్లి తర్వాత కూడా తాను సినిమాల్లో కంటిన్యూ అవుతానంటోంది. అంతేకాదు, ఆమె భర్త (కాబోయే) భరత్ స్వయంగా ఆమెని హీరోయిన్‌గా పెట్టి సినిమా నిర్మించే వుద్దేశంలో కూడా వున్నాట్ట.**



మోటార్‌షెడ్‌కి తలుపు లేదు. చుట్టూ ఎత్తయిన గోడ, ఆపైన సిమెంటురేకుల కప్పు మాత్రమే.

ఆ కప్పుకింద, ఆ నాలుగు గోడల మధ్య మట్టి మీద పడుకుని, చెమటలు కక్కుతూ కష్టపడుతున్న ఆ శరీరాలను అతడు చూసాడు.

కొద్ది క్షణాలు మెదడు పనిచేయలేదు. అప్రయత్నంగానే సవ్వడి చేయకుండా వెనుదిరిగాడు. వేణుకి దగ్గరగా వెళ్ళాక అతడి ముఖంలోకి చూడడానికి ఇబ్బందిగా అనిపించింది.

అతడే ''పద వెళ్దాం'' అంటూ వెనుదిరిగాడు.

మాటలు షెడ్‌లోని వారికి వినిపించనంత దూరం వచ్చాక సమన్విత్ అడిగాడు. ''అతడెవరో నీకు తెలుసా?''

''మన పాలేరు''

''మరి ఆవిడ?''

''అతడి భార్య''

అదిరిపడి వేణు ముఖంలోకి చూసాడు సమన్విత్. ''భార్యాభర్తలు ఇలా.. ఇలా కక్కుర్తిగా, కటిక నేలమీద, మట్టి వాసనలో.. అసలు దీన్ని రొమాన్స్ అంటారా?''

సమన్విత్ అలాంటి దృశ్యం చూడవలసివచ్చినందుకు బాధ పడడమో లేక ఆవేశపడడమో జరుగుతుందని మాత్రమే అనుకుంటూ వస్తున్నాడు వేణు. కానీ అతడి మాటలు విన్నాక కొద్దిపాటి అయోమయం కలిగింది. అసలు అతడేమంటున్నాడు?

''అంటే నువ్వనేదేమిటి?''

''చాలా దేశాలలో ఇప్పటికీ భారతీయులంటే మురికి మనుష్యులనే అభిప్రాయమే వుంది. ఇప్పుడీ రొమాన్స్ చూసాక నాకూ ఆ అభిప్రాయమే కలుగుతోంది. కనీస వసతులు, ఇరువురి శరీరాలు పరిశుభ్రంగా వుండాలి కదూ? అలాంటివేమీ లేకుండా ఎవరైనా వస్తారేమోనని భయపడుతూ, మట్టిమీద పొర్లాడుతూ, చెమట వాసనను భరిస్తూ, వీలయినంత త్వరగా సెక్స్‌ని ముగించడం- అది సెక్స్‌ని ఎంజాయ్ చేయడం ఎలా అవుతుంది? అందుకే వాళ్లకు మేనర్స్ లేదనే బాధ కలుగుతోంది నాకు'' సమన్విత్ చాలా చిరాకుగా

ముఖం పెట్టాడు.

వేణు సమన్వితకేసి పరిశీలనగా చూస్తున్నాడు. అతడు అన్న మాటలు తనకు బాధ కలిగిస్తున్నాయి. కానీ వాదించడం వలన ప్రయోజనం లేదు.

''సరే! వెళ్దాం పదా'' అంటూ బయల్దేరదీసాడు వేణు.

★ ★ ★

పెళ్లి పనులు మొదలయ్యాయి.

ఇంటికి రంగులేయించడం, గడపలకు పసుపు కుంకుమలద్దడం, పట్నం నుండి సరుకులు తేవడం, పెళ్ళి పత్రికలు ప్రింటింగ్, వంటవాళ్లు హడావుడి, బట్టలు, నగల కొనుగోళ్లు- 'పెళ్లంటే ఇంత హడావుడి వుంటుందా' అనుకున్నాడు సమన్విత్.

పెళ్ళి ఇంకో వారం రోజులు వుందనగానే ఊరు నుండి దిగింది తన మేనత్త మీనాక్షి. అమె వెంట మేనకోడలు సుమతి కూడా వుంది.

## నేనేం పెద్దదాన్ని కాను

**విద్యాబాలన్ చూడ్డానికి మరీ యంగ్ హీరోయిన్‌లా కనబడదు అనే టాక్ బాలీవుడ్‌లో వినిపిస్తునే వుంటుంది. ఈ నేపథ్యంలో ఆమె కుర్ర హీరో షాహిద్ కపూర్‌కి జోడిగా ఓ సినిమాలో నటిస్తోంది. అతని పక్కన విద్య చాలా పెద్దదానిలా కనిపిస్తుంది కదా! డైరెక్టర్ అజీజ్ మీర్జా ఎలా తీసుకున్నాడు అని జనాలు ముక్కున వేలేసుకుంటున్నారు. విద్య మాత్రం నేనేమీ అంత పెద్దదానిలా కనిపించను. ఇద్దరం చక్కని పెయిర్‌లానే కనిపిస్తాం. ఇవన్నీ కొంతమంది పనిగట్టుకుని చేసే ప్రచారాలే అని తేల్చిపారేస్తుంది.**



''ఏం నాయనా సమన్విత్! నన్ను చూడాలని వారం ముందుగానే ఈ పెళ్ళికి వచ్చాను'' అంటూ ఆప్యాయత కురిపించింది.

అతడికి తన మేనత్త మీదగానీ, ఆమె పద్దెనిమిదేళ్ల కూతురు మీదగానీ ప్రత్యేక అభిమానం కలగలేదు.

పెళ్ళి ముహూర్తానికి మరో మూడు రోజులే టైముంది. పెళ్ళి పనులు ఊపందుకున్నాయి.

ఆ రోజు మధ్యాహ్నం కాసేపు నిద్రపోయి లేచాక, సమన్విత్ వేణుకోసం ఇల్లంతా వెతికాడు. అతడు కనిపించలేదు. ''తాతయ్యా! వేణు ఎక్కడికెళ్ళాడు?''

''పొలానికి వెళ్ళాడురా''

''సరే! నేనూ పొలం వరకూ వెళ్తాను'' అంటూ ముందుకు అడుగులేస్తుంటే, సుమతి వచ్చింది.

''బావా! నేనూ నీ వెంట వస్తాను''

'వద్దు' అని చెప్పాలనిపించింది. అంతలోనే 'ఆమె వస్తే నష్టమేమిటి?' అని మనసు చెప్పడంతో తను నిలువుగా తలూపక తప్పలేదు.

ఇద్దరూ గడప దాటారు పొలం చేరారు.

పొలంలో వేణు కనిపించలేదు. అతడికోసం పొలమంతా కలయతిరిగాక సమన్విత్ సుమతి వైపు చూసాడు. ''వేణు ఎక్కడికెళ్ళినట్టు?''

''మరేదయినా పనికోసం పొలం నుండి త్వరగా వెళ్ళిపోయి వుంటాడేమో''

''మరేం చేద్దాం?''

''ఎలాగూ ఇంత దూరం వచ్చాం. కాసేపలా కూర్చుని వెళ్దాం''

తనకిష్టం లేదు. అలాగే ఆమె ఇష్టాన్ని కాదని అనడమూ ఇష్టం లేకపోయింది. అందుకే అడిగాడు ''ఎక్కడ కూర్చుందాం?''

''అదిగో.. ఆ మోటార్‌షెడ్ దగ్గర...'' ఆమె అతడి జవాబుకోసం ఎదురు చూడకుండానే అటు వైపు అడుగులేయసాగింది.

అతడు ఒక అడుగు అటు వేసాక మోటార్‌షెడ్ వైపు చూసాడు. ఆ దృశ్యం కనుల ముందు కదలాడింది. తనలో ఇప్పటికీ అదే భావం. 'మురికి మనుష్యులు.. ఎంత కక్కుర్తి యైనా, మరీ మట్టిలో పొర్లాడుతూ..'

అతడింకా షెడ్ దగ్గరకు చేరుకోలేదు. ఆలోచనలు చెదరగొడుతూ ఓ వర్షపు చినుకు అతడిని తాకింది. చప్పున ఈ లోకంలోకి వచ్చి ఆకాశంకేసి చూసాడు. ఆకాశమంతా నల్లటి మబ్బులతో నిండి వుంది. వర్షం సూచనను తనసలు గమనించనే లేదు.

''ఇంటికెళ్ళేలోపు ఎలాగూ తడిసిపోయేలా వున్నాం. ఇప్పుడేం చేద్దాం?'' అతడు ఆమె ముఖంలోకి చూసాడు.

''ఆ షెడ్‌లో కాసేపు నిలబడుదాం'' ఆగి అతడికి చెప్పి తిరిగి అడుగులేసింది.

ఆమె వెనుక అటువైపు నడుస్తుంటే, మనసులో ఏదో తెలియని భావం- అనీజీనెస్‌ని కలుగజేయసాగింది.

షెడ్‌కి చేరుకునేసరికి వర్షం పెద్దదయ్యింది. ఇద్దర్నీ చిరుజల్లులు తడిపొడిగా తడిపేసాయి. అతడు చిన్నగా గొణిగాడు. ''బ్యాడ్ సిట్యువేషన్''

సుమతి మాట్లాడలేదు. షెడ్ పైకప్పుకేసి చూస్తోంది. అది పేరుకు రేకుల షెడ్. అయినా పాడుబడిన పూరిల్లులా వుంది. రేకులకు బోల్ట్‌లు బిగించిన చోటు నుండి వర్షం నీరు ధారగా కారుతున్నాయి. అలా ఒక చోటు కాదు, పదిచోట్ల.

అతడూ ఆ విషయం గమనించాడు. అందుకే అటునిటు చూస్తే తనున్న చోట మాత్రమే కాస్త పొడిగా వుండి పైనుండి వర్షం ధార పడడంలేదు. ''ఇలారా సుమతీ'' కాస్త దూరంగా వున్న ఆమెను చూస్తూ పిలిచాడు.

సుమతి మొదట తటపటాయించింది. కాని అప్పటికే పైనుండి పడుతున్న వర్షపుధార భుజాన్ని తడిపేయడంతో, నిలుచున్న చోటనే నిలబడడం కష్టమని అర్థం చేసుకుంది. అతడికి దగ్గరగా వెళ్ళడం తప్పనిసరి అనుకుంది. ఒక అడుగు ముందుకేసి అతడు ముందు నిలబడింది.

ఒకటి.. రెండు.. మూడు.. పది క్షణాలు గడిచాయి. చాలా దగ్గరలో పిడుగు పడిన భయంకరమైన శబ్దం.

అదిరిపడి సుమతి ఒక అడుగు వెనక్కు వేసింది. ఆమె తూలిపడుతుందనుకున్న సమన్విత్ చప్పున ఆమె నడుము చుట్టూ ఓ చెయ్యి, మెడ చుట్టూ మరో చెయ్యివేసి పొదివిపట్టుకున్నాడు.

అదిరిపాటు నుండి బయటపడ్డాక, తనే స్థితిలో వుందో ఆమె గమనించింది. మెడ చుట్టూ వున్న చేయి ఎదపొంగులను అదుముతున్న విషయం అతడికి తెలుసో లేదోగానీ ఆమె గుర్తించడంతోనే తనువులో

ఏవో ప్రకంపనలు మొదలయ్యాయి. అతడి నుండి విడవడమని మనసు చెపుతోంది. విడివడితే ఆ సుఖం దూరమవుతుందని తనువు సహకరించడం మానేసింది. ఆమె తనువులో మొదలైన స్పందన అతడు గుర్తించలేదు.

పిడుగుపడిన పది క్షణాలను గాలి విసురుకు వర్షపుజల్లు లోపలికి చొరబడి వారిద్దర్నీ తాకింది. ఆ జల్లు తనను తాకగానే వళ్ళు జలదరించినట్టుగా ఒక్కసారిగా అతడికి అభిముఖంగా తిరిగింది. ఆమె అలా తిరగడంతో తనువుతో తనువు రాపిడి జరిగి అతడికీ ఏదోలా అనిపించింది. కాని తనను తాను సర్దుకునే ప్రయత్నంలో దీర్ఘంగా నిశ్వసిస్తూ, తలదించి ఆమె ముఖంలోకి చూసాడు. అప్పుడే ఆమె కూడా ముఖం పైకి లేపింది. చూపు-చూపులో కలిసింది. ఆమె ముఖంలో కదలాడే మార్పు, ఆ కళ్లలోని కోరిక అతడికి అర్థమయ్యాయి.

పది క్షణాలపాటు మనసులోనే తప్పొప్పుల సమీక్ష జరిగింది. తప్పుకుందామనే అనుకున్నాడు. కానీ తనకూ వయసు సహకరించలేదు. వాతావరణం మాత్రం రెచ్చగొట్టింది.

దాంతో అతడి చేతులు ఆమె తనువు చుట్టూ పెనవేసుకుంటూ, తనకు దగ్గరగా లాక్కున్నాయి. అతడి రియాక్షన్ ఆమెలోని విచక్షణ పూర్తిగా కోల్పోయేలా చేసింది.

సమన్విత్ ఇక ఆగలేకపోయాడు. ముద్దులతో మెడవంపును పలకరిస్తూ, నడుమును వంచాడు. దాంతో ఆమె నేలకు జారింది. అతడు ఆమె మీదకు చేరాడు.

ఆ సమయంలో పరిసరాల జ్ఞానం వారికి లేదు. ఆనందం అవధులు దాటుతుంటే మరో లోకపు లోగిళ్ళలో పసిపాపల్లా విహరించసాగారు.

ఎప్పటికో కాలం గుర్తుకువచ్చింది. అప్పుడే ఏదో అలికిడి వినిపించింది. ఇద్దరూ వడివడిగా బట్టలు సర్దుకున్నారు. ఒకరి ముఖంలోకి ఒకరు చూసుకోవడానికి సిగ్గనిపించింది. బయట వర్షం కుండపోతగా కురుస్తూనే వుంది. ఇక అక్కడ వుండడం ఇబ్బందిగా అనిపించింది. షెడ్‌లో నుండి బయటకొచ్చారు. వర్షానికి వంటికి అంటిన మట్టి కొట్టుకుపోయింది.

ఇంటికెళ్లేసరికి వర్షమూ తగ్గింది.

★ ★ ★

సమన్విత్‌ని విమానం ఎక్కించడానికి వెంట వచ్చాడు వేణు.

కారు ఎయిర్‌పోర్ట్‌లో ఆగాక లగేజీ తీసుకుని లాంజ్‌వైపు నడిచారు ఇద్దరూ.

మరో అర్థగంటలో ఫ్లైట్ బయలుదేరబోతుందని అనౌన్స్‌మెంట్ వినిపించింది. అప్పుడే వేణు చెయ్యిసాచి చెప్పాడు. ''బై సమన్విత్''

''బై''

''ఈ దేశానికి మళ్ళీ ఎప్పుడొస్తావ్?''

''చాలా త్వరలోనే. కానీ కచ్చితంగా తెలియదు''

''పోనీ!.. మన దేశంలో మామూలు మనుషుల భావోద్వేగాల ఉధృతికి కారణమైనా తెలిసిందా?''

సమన్విత్ ఉలిక్కిపడ్డాడు. తన మనసులో ఏదో అనుమానం. దాంతోపాటే మనసులో కదలాడిన గిల్టీఫీలింగ్. మనసు మూలల్లో ఎక్కడో కొద్దిపాటి భయమూ... మిళితమయ్యాయి.

గొంతు పెగలచ్చుకోవటం కష్టమైనా, కష్టపడే అడిగాడు ''అంటే?''

''ఆరోజు రొమాన్స్ గురించి మాట్లాడుతూ ఆహ్లాదకర వాతావరణం, కనీస వసతులు, శరీరాల పరిశుభ్రత.. ఎన్నెన్నో అవసరమన్నావ్. కాని...''

అతడు నవ్వాడు. ఆ నవ్వులో ఎన్నో భావాలు సమన్విత్ గుండెలను తాకాయి. అతడు వేణుకేసి అలా చూస్తుండగానే తను పూర్తిచేసాడు. ''ఆకలైతే వడివడిగా చేతులు కడుక్కుని, ఆ చేత్తో భోంచేయడంలో సంతృప్తి వుంది. సహజత్వమూ వుంటుంది. అలా భోంచేయకుండా స్పూన్‌కోసం వెతుకులాడితే అది కృత్రిమత్వమే అవుతుంది. దానికి మేనర్స్ అని ముసుగేస్తే, అది సరికాదు సహజత్వాన్ని విస్మరించడం మానవనైజం కాదు.

## ప్రియమణి విజయరహస్యం

**సినిమాల్లోకొచ్చిన కొత్తల్లో ఫెయిల్యూర్‌ని చవిచూసి (ఆమె తొలిచిత్రం 'ఎవరే అతగాడు' ఫ్లాప్ సినిమా) తిరిగి పట్టుదలతో 'పెళ్లయిన కొత్తలో' సినిమాలో అవకాశం సంపాదించుకుని విజయపథంలో పయనిస్తున్న ప్రియమణిని మీ విజయ రహస్యం ఏమిటి? అంటే- 'ఏం లేదు, ఎప్పుడూ ఆనందంగా వుండడానికే ప్రయత్నిస్తాను. ఎలాంటి కష్టం వచ్చినా డీలా పడిపోకుండా వీలైనంత వరకూ సంతోషంగా ముందడుగు వేస్తాను. అంతేకానీ, పరాజయం చవిచూసినప్పుడు కుంగిపోయి అలాగే వుండిపోకూడదు. అందుకే నేను అందర్నీ యాక్టివ్‌గా వుండమని ప్రోత్సహిస్తుంటాను' అంటోంది.**



అలాగే.. ఆవేశం కలిగితే మట్టిలో పొర్లాడితే వారు మురికి మనుష్యులైపోరు. మానవుడిలోని సహజసిద్ధ కోరికను సహజంగా తీర్చుకోవడమే అవుతుంది. ఈ మాత్రం సహజత్వం లేకపోతే మనిషికి, యంత్రానికి తేడా వుండదు''

సమన్విత్ అప్పటివరకూ మనసులో దాచుకున్న భావం బయటపెట్టాడు. ''అవును! మట్టివాసనతో మిళితమైన శృంగారం ఎంత మధురంగా వుంటుందో చూసాను. ఆ అనుభూతి మళ్ళీ మళ్ళీ పొందడంకోసమే ఈ దేశం వస్తాను. అయితే మేనత్త కూతురు సుమతితో కాదు. నా శ్రీమతి సుమతితో కలిసి ఆ అనుభూతి ఆస్వాదిస్తాను''

వేణు హాయిగా నవ్వాడు ''థాంక్యూ వెరీ మచ్ సమన్విత్'' చేతిలో చేయి కలిపి చెప్పాడు.

☆